డ్రామా అవుతోంది. క్లైమాక్స్. మంచి ఊపు. హాల్లో ఏసీ ఆపేసారు. చెమటలు పట్టేస్తున్నాయి. అయినా జనం చూస్తున్నారు. జయంత్, నీల స్టేజీమీద రెచ్చిపోయి డైలాగ్స్ వదుల్తున్నారు. అంత వేడిలోనూ, టెన్షన్‌లోనూ జయంత్ నీలని ఓరకంట చూస్తూనే వున్నాడు.

అయిపోయింది. తెర దింపారు. జనం చప్పట్లు. కొంతమంది లేచి నించుని, కొంతమంది కూచుని తెరవెనుక నుంచి ఆర్టిస్టులందరూ బయటకి వచ్చి వంగి దణ్ణం పెట్టి ప్రశంసలు అందుకున్నారు.

# బెట్‌కి పైబెట్టు

**-వరుణ**



జయంత్ అటూ ఇటూ చూస్తున్నట్లు నీలని చూస్తూనే వున్నాడు.

డ్రామా ట్రూపుకి అతను పాతవాడే. నీల కొత్తది. ఫస్ట్ టైమ్ అయినా ఎక్సలెంట్ అంటూ అంతా మెచ్చుకున్నారు. జయంత్ కూడా అదే అనుకున్నా ఆమె పెర్‌ఫామెన్స్ ఒక్కటేకాదు- అందం- ఫిగర్- ఒంపులు.

ట్రూపంతా ఆమె చుట్టూచేరి అభినందిస్తుంటే గుంపు వెనుక నుంచుని అడ్మైర్ చేస్తున్నాడు. జనం అటూ ఇటూ వెళ్లిపోతుంటే ఆమె పైట కొంచెం జారి సర్దుకుంటుంటే వక్షసంపద మధ్య ఒక గోల్డ్ చెయిన్. దానికి ఒక డాలర్. జాగ్రత్తగా మళ్లీ చూసాడు. ట్రాన్స్‌పారెంట్ చీరలోంచి కనిపించింది ఆ డాలర్ ఒక తాయెత్తు. మొహంవైపు చూసాడు. ఎదుటివాళ్లతో మాటాడుతూనే ఆ చెయిన్‌ని జాకెట్ లోపలకి తోసింది. జయంత్‌కి ఇమ్మిడియెట్‌గా బుర్రలోకి వచ్చినది శ్రీనాధ కవి సార్వభౌమ.

''తొలకరి మంచు తీగ గతి తోప దుకాణము మీదనున్న ఆ అలికులవేణితో

తమలపాకులు బేరములాడబోయి-నే వలచుటకేమి

శంకరుని వంటి మహాత్ముడె లింగ రూపుడై కలికి మిటారి చనుగుబ్బల

సందున నాట్యమాడగన్''

శ్రీనాధుడు తమలపాకుల అమ్మితో సరసాలు ఆడుతూ ఆమె ఫిగర్ చూసి మెచ్చుకుంటూ ఆమె వక్షోజాల మధ్య గొలుసుకి వేళాడుతున్న శివలింగం చూసాడు. ఆ సందులో ఇరుక్కుని ఆవిడ కదలికల్లో బయటకి వచ్చి ఇలా-

అలా సరసాలాడుతుంటే బావమరిది కంగారుగా వచ్చి అక్కని గుర్తుచేసి తగదంటే నవ్వేసి ఆ మహాకవి పాడిన పద్యం...

బావమరిదితో అన్నాడు ''ఆ శివుడివంటి మహాదేవుడే లింగరూపంలో అమ్మి

నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో చన్నీటి జల్లు!

## అడల్ట్స్ ఓన్లీ!



వక్షోజాల మధ్య అటూ ఇటూ కదులుతూ డాన్స్ చేస్తున్నాడు. నేనెంత ఆఫ్టర్‌ఆల్'' అన్నాడు.

''మరి నాకూ ఓ ఛాన్స్''

అనుకున్నాడు జయంత్ నీలని చూస్తూ.

జయంత్ బాగా చదువుకున్నాడు. 28 ఏళ్ల వయసులో 14 ఏళ్లు నాటక సర్వీసు. చూడ్డానికి అందంగానే వుంటాడు. బాగా వున్నవాడే.

నీల అటూ ఇటూ మాటాడుతూ నవ్వుతూ అప్పుడే ఇద్దరు కుర్రాళ్లు ఆటోగ్రాఫ్ అడుగుతుంటే ఆశ్చర్యపడిపోయి నేనా అన్నట్లు కళ్లు పెద్దవి చేసి చూసి సంతకం పెట్టి మధ్యలో ఓసారి జయంత్‌వైపు చూసింది. స్మైల్. అటూ ఇటూ కూడా.

జనం వెళ్లిపోయారు. మిగతా ట్రూపువాళ్లు కూడా మేకప్ తీసేసి భుజాలకి సంచులు వేళాడదీసుకుని బయలుదేరారు. జయంత్ నీల కోసం ఆగి ఆమె బయటకి రాగానే తనూ బయలుదేరాడు. ఎంట్రెన్స్‌దాకా వచ్చాక ధైర్యం తెచ్చుకుని ''హాయ్'' అన్నాడు. నీల కూడా అంది.


వారం నుంచి రిహార్సల్స్ అవుతున్నా నీలతో మాటాడే అవకాశం దొరకలేదు. తన గురించి తెలుసుకోవాలని ఎంత ట్రై చేసినా కుదరలేదు. ఎప్పుడొస్తుందో ఎప్పుడు వెళుతుందో తెలీదు. ఇన్నాళ్లకి ఛాన్స్.

నీల బ్లూస్కర్ట్, వైట్ టీషర్ట్ టక్ చేసుకుంది. నీల నడుస్తుంటే దొంగలా ఆమె ఎద సంపద చూస్తున్నాడు. మళ్లీ శ్రీనాధుడు.

''పటువు గుబ్బలదాన నయమైన వయ్యారి నడలదానా''

కావాలని తాళాలు కిందపడేసి ఆమెని ఓ రెండడుగులు ముందుకు వెళ్లనిచ్చాడు. జయహో శ్రీనాధా. ''పిరుదు నాట్యము సేయగ''

అలా ఆమె వెనుక అందం చూసి చూపు తిప్పుకోలేక కుడిచేత్తో కింద తాళాలకోసం తడుముకుంటున్నాడు. ఆగింది నీల. జయంత్‌కి ఆమె నడుం, కింద పోర్షన్ మాత్రమే కనిపిస్తోంది. సడెన్‌గా నడక ఆపి వెనుక భాగం అటు తిరిగిపోవడం చూసి తల దించి తాళాలు తీసుకుని కంగారుగా లేచి నించున్నాడు. కొంచెం సిగ్గుపడుతూనే నీల దగ్గరికి వెళ్లాడు.




A కార్టూన్

చీకటిపడింది. మసకగా వుంది. ఆమె జయంత్‌వైపు చూస్తున్నా చాలా కన్వీనియంట్‌గా తను మాత్రం వెన్నెలలాంటి చిక్కని తెల్లని ఆమె హృదయాన్నే చూస్తున్నాడు. తన చూపు ఆమెకి కనబడదన్న ధైర్యంతో.

''యూ వాంట్ ఏ డ్రింక్ ఆర్ సమ్‌థింగ్?'' అడిగాడు.

''లేదండీ. లేటవుతోంది. 7 గంటలకి బస్ మిస్సయితే కష్టం''

ఎక్కడికని అడిగితే మాదాపూర్ అంది. తను వెళ్లాల్సింది జూబ్లీహిల్స్. 20 నిముషాల ప్రయాణం ఎక్స్‌ట్రా అయినా ఫర్లేదనుకుని ''నేను డ్రాప్ చేస్తానండీ'' అన్నాడు.

అందరూ ముందు అనేటట్టే తను అనుకున్నట్టే ''అబ్బే ఎందుకండీ మీకు శ్రమ'' అంది. మళ్లీ మామూలుగా అందమైన అమ్మాయి అలా అంటే చొంగ కార్చే ప్రతి అబ్బాయి అన్నట్టే ''ఇట్స్ మై ప్లెషర్'' అన్నాడు.

మొత్తానికి కార్లో బయలుదేరారు. ఛెండాలమైన రోడ్డు. ఎంత మారుతీ ఎస్టీమ్ అయినా గతుకులకి ఎగిరిపడుతోంది. జయంత్ దృష్టి పూర్తిగా రోడ్డుమీద లేదు. మామూలుగా డ్రైవ్ చేసేవాళ్లు గతుకుల్లోకి పోకుండా కారుని పక్కనుంచి తీసుకువెళతారు. జయంత్ ముందు అలా జాగ్రత్తపడ్డా నిముషం తరువాత గతుకులని వెతుక్కుంటూ వీలైనంత పెద్ద గుంటల్లోకి కారుని దింపుతున్నాడు. కారణం 'ఎగసిపడే పై ఎద పైకెగసి కింద కురికె'

నీల ఏమీ పట్టించుకోలేదు. ఆపుకోవాలనీ, దాచుకోవాలనీ ప్రయత్నించలేదు. చేయి జాపి కాసెట్ ప్లేయర్ ఆన్ చేసింది. అంతగా లైట్ లేకపోయినా అతను తనని తన శరీరంలో ఏ భాగం చూస్తున్నాడో తెలుసుకోవడం ఆమెకి కష్టంకాలేదు. ఓసారి తనవైపు చూసుకుంది. అతన్ని చూసింది. అతను ఓసారి రోడ్డుని ఇంకోసారి గుడ్లు మాత్రం తిప్పి దొంగతనంగా తనని చూడడం. కావాలని గుంటల్లోకి దింపడం. అంతా అర్ధమైంది. నవ్వుకుంది. వినిపించే పాట హమ్ చేసుకుంటూ-

అడిగాడు 'ఓసారి మా ఇంటికి రాకూడదండీ. నా ట్రోఫీలు అవీ చూద్దురుగానీ''

నీల ఏమనలేదు.

జయంత్ పరిస్థితి ఏం బాలేదు. పక్కన ఓ బ్యూటీని పెట్టుకుని టైం వేస్టయిపోతోందని గుబులు. దగ్గర పడుతున్నకొద్దీ ఏవో ఆలోచనలు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ దగ్గర. గుండె లబ్‌డబ్‌మని కొట్టుకోవడంమాని లబ్‌డ్ లబ్‌డ్ అని కొట్టుకుంటోంది. ఎలాగైనా ఇంకాసేపు నీలతో గడపాలని ధైర్యం చేసాడు.

''మీకు ఇబ్బంది లేకపోతేనే సుమండీ. ఓ పావుగంట-నేదింపేస్తాగా ఎలాగూ''

రేస్‌పాన్స్‌లేదు. కంగారు, గుండె లల్‌బడ్ లల్‌బడ్-నిముషం దాటింది.

''సరే. కానీ ఎక్కువసేపు వద్దండి. ఇంట్లో వెయిట్ చేస్తుంటారు'' జయంత్ గుండె ఈసారి కొత్తగా డబల్ డబల్‌డ్ అంది. 'ఓకే' అనుకున్నాడు. అన్నాడు.

ఇల్లు-గేట్-వాచ్‌మేన్. కారు ఆగింది. తలుపులు ఇంటి తలుపు-లోపల లైట్లు.

''రండి. కూచోండి'' ఎట్సెట్రా-''ఇప్పుడే వస్తా''

## A జోక్స్

**ఫ్చ్!**

రాత్రి శోభనం జరిగి తెల్లారగానే ''ఎలా వుంది?'' అంటూ మీసాలు మెలేస్తూ అడిగాడు కొత్త పెళ్లికొడుకు.

''అబ్బే! నాకేమీ కొత్తదనం కన్పించలేదు'' నోరు జారిందా కొత్త పెళ్లికూతురు.

★★

**చెయ్యి**

''ఆ దొంగ మీ జాకెట్లో చెయ్యి పెట్టి పర్స్ కొట్టేస్తే అప్పుడరవకుండా ఇప్పుడరుస్తారేంటి?''

''వాడు జాకెట్లో చెయ్యి పెట్టింది పర్స్ కోసమేనని నాకేం తెలుసు?''

-తిరుమలరాజు రఘువర్మ (దేవుపల్లి)

★★

**ఎవరు?**

''సుశీలా! నువ్వు నెలతప్పావు కదా ఈ శుభవార్త నీ బాయ్‌ఫ్రెండ్‌తో చెప్పావా?''

''అదే ఎవరికి చెప్పాలో అర్ధం కావట్లేదు''

-సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి (కొమరగిరిపట్నం)

నీల చుట్టూ చూసింది. టీపాయ్ మీద చెస్‌బోర్డు. చాలా అందంగా వుంది. నగిషీలు చెక్కి- బ్రాస్ ఫినిష్ (రాజులకాలంలాగా)

బోర్డు దగ్గర కూర్చుంది. ఆట సగం అయినట్టున్న బోర్డు చూసింది. జయంత్ వచ్చాడు. చేతినిండా అవార్డ్సు సర్టిఫికెట్స్.

"నిన్న మా ఫ్రెండ్‌తో ఆడాను. ఆట రేపు ఫినిష్ చేస్తాము"

నీల అతనివైపు చూసి మళ్లీ చెస్‌బోర్డువేపు చూసింది. జయంత్ చేతిలోవి పక్కనపెట్టాడు. మళ్లీ లోపలికెళ్లి రెండు గ్లాసులతో కోకోకోలా తెచ్చాడు. ఆమె తీసుకునేదాకా పట్టుకుని నించుని కూచున్నాడు.

మాటల్లో పెట్టి నీలకి చెస్ అంటే ఇష్టం అనీ, సరిగ్గా ఆడడం రాదనీ తెలుసుకున్నాడు. తనకి చెస్ ఎంత ఇష్టమో చెప్పాడు.

"ఇంక బయలుదేరుతానండీ" అంది లేస్తూ.

జయంత్ కొంచెం కంగారుగా "వెళుదురుగానిలెండి. పది నిముషాలు. ఒక్క ఆట-చెస్"

ఆమె కూడా కంగారుగానే "లేదండీ. వెళ్లాలి. ఇంకోసారి వస్తానుగా" అంది.

"మరే-ఇంకోసారి మీరు నాకు దొరకడమూ మనం ఆడడం కూడానూ. ప్లీజ్ ఒక్కాట" నీల మళ్లీ ఏదో అనబోతుంటే మాటాడనివ్వకుండా "ప్లీజ్ ప్లీజ్ ప్లీజ్" అంటూ నించున్నాడు. అంటూనే కళ్లు మూసుకుని-ఇంకా అంటూనే మోకాళ్లమీద కూచున్నాడు. ఇంకా ఇంకా అలా అంటూనే దణ్ణం పెట్టాడు. అంటూనే వున్నాడు.

కాసేపాగి ఆపి కళ్లు తెరిచాడు. నీల ఎదురుగాలేదు. చెస్‌బోర్డువైపు చూస్తోంది. అడిగింది "మరి మీ గేమ్ అవ్వలేదుగా. మార్చడం ఎలా?"

> **కుడి కాలు నేలకేసి కొట్టింది కోపంగా. జయంత్ కంగారుగా చూస్తున్నాడు. రెండు చేతులు స్కర్ట్‌లో టక్ చేసివున్న టీ షర్టుని బయటకి తీసాయి. మెల్లగా పైకి లేపాయి. జయంత్‌కి తెల్లటి నున్నటి ఆమె నడుం కనిపించింది. బొడ్డు. ఇంకా పైకి. పింక్ కలర్ బ్రా. ఆమె అంతవరకూ ఈజీగా తీస్తున్నది. కొంచెం గుంజాకోవడం ప్రారంభించింది. జయంత్ ఆమె బ్రానీ, దానిలోపల ఆస్తిని చూస్తున్నాడేతప్ప ఇంకేదీ కనబడలేదు. ఇంకా పెనుగులాట. పైకి చూసాడు.**

"నో ప్రాబ్లమ్. నాకన్నీ పొసిషన్స్ గుర్తే" అన్నాడు.

సర్దడం స్టార్ట్ చేసింది. మనసులో గట్టిగా నవ్వేసాడు. బయటకి "థాంక్యూ థాంక్యూ" అన్నాడు. కూచున్నాడు.

జయంత్ ఓ రూపాయి బిళ్లతీసి "టాస్ వేద్దామా ఎవరు ముందు ఆడాలో తేల్చుకోడానికి?" నీల మెల్లగా నవ్వింది. "సెక్సీ" అనుకున్నాడు.

నీల రెండు పావులని తీసింది బోర్డు మీద నుంచి. ఒకటి నలుపు ఒకటి తెలుపు. గుప్పిట్లో దాచి రెండు చేతులు తన వెనక్కి తీసుకెళ్లింది. టీషర్ట్ ఇంకా బిగుసుకుంది. షేపులు ఇంకా బాగా కనిపించాయి జయంత్‌కి. ఎంత ప్రయత్నించినా కళ్లు అవి చూడకుండా తిప్పుకోలేకపోయాడు. అదేం పట్టించుకోకుండా నీల నోరు కొంచెం తెరచి నాలిక ఒక పక్కకి పెట్టి కళ్లు కొంచెం ముడిచి వెనుక చేతులతో ఏదో చేస్తూ సడెన్‌గా రెండు గుప్పిట్లూ ముందుకు చాచింది.

"ఒకటి ముట్టుకోండి" అంది.

అదిరిపోయాడు.

చేతులనా లేక... ఈ లోకంలోకి వచ్చి చేతులనే అని డిసైడ్ చేసుకుని నీల కుడి చేతిని పట్టుకున్నాడు. ఆ చేయి తెరిచి తెల్లటి పావు చూపించింది. "ఫస్ట్ మీరే" అంది.

"ఏదైనా పందెం వేసుకుందామా?" అడిగాడు మామూలుగా.

హేండ్‌బాగ్‌లోకి చూసి "నా దగ్గర అట్టే డబ్బులేదు" అంది.

"తక్కువ పందెం అయినా ఓకే" అన్నాడు.

"అంటే?"

"మీరెంత ఇవ్వగలరు?"

"ఎంత పందెం?" అడిగింది.

"మీరు గెలిస్తే ఐదువందల రూపాయలు" అన్నాడు.

"నేను ఓడిపోతే?"

"మీ వంటి మీదనుంచి ఏదైనా ఒకటి తీసెయ్యాలి" అన్నాడు.

ఆ మాటలు మామూలుగానే అన్నా అన్న వెంటనే వణుకు పుట్టింది.

అయ్యబాబోయ్ అనుకుని హడిలిపోయాడు. ఈడ్చి చెంపమీద కొట్టి వెళ్లిపోతుందేమోనని ఎదురుచూసాడు. ఒక్క క్షణం జయంత్‌వైపు చూసి "ఒక్క ఆటే కాబట్టి ఫర్లేదనుకుంటా కదా?" అంది.

తల వూపుతూనే ఆట ప్రారంభించాడు.

ఏవరేజ్ ఆట నీలది. అర్ధగంట ఆట సాగనిచ్చి ఆమె మరీ దారుణంగా ఓడిపోకుండా ఆట ఫినిష్ చేసాడు. గుండె లయ-లాలబడ్-బాడ్‌ల్... ఒకసారి ఆమెవైపు చూసాడు ఏం తీస్తుందో అని. ధైర్యం చాలక మళ్లీ సర్దడం మొదలుపెట్టాడు.

నీల రెండు చెప్పులూ తీసేసి గట్టిగా నవ్వేసింది. కుడి చేత్తో నోరు మూసేసుకుంటూ. జయంత్ థ్రిల్లయిపోయాడు ఆ నవ్వుకి.

"టీ తాగుతారా?" అన్నాడు లేస్తూ. నీల వాచ్ చూసుకుని "ఓకే. కానీ నేను బయలుదేరాలి."

తెచ్చాడు. కప్పులో పోసిస్తూ "నేను గెలవడం ప్యూర్ లక్. మీ ఆట బాగుంది" చిన్ననవ్వు.

"ఇంకో ఆట" నీల ఏమన లేదు.

"పందెం రెట్టింపు" అన్నాడు.

"అంటే?"

"వెయ్యిరూపాయలు- లేదా ఇంకోటి తీసెయ్యాలి"

కుర్చీ దగ్గరకు లాక్కుంది. ఆటలో జయంత్ కొన్ని తప్పులు చేసి సరి చేసుకుని గెలవడానికి చాలా టైమ్ పట్టింది. నీల తన తలకి కట్టుకున్న స్కార్ఫ్ తీసేసింది. జుట్టు అందంగా వీపువరకు ప్రవహించింది. జుట్టు వాసన చూడాలనిపించింది జయంత్‌కి. ఏదో అలజడి లోపల.

"నేను ఆల్మోస్ట్ గెలిచాను" అంది.

"ఆల్మోస్ట్" గుర్తు చేసాడు. "మళ్లీ ఇంకో ఛాన్స్ కావాలా లెవెల్ చేసుకోవడానికి? ఈసారి పందెం 2000"

ఆలోచించింది. "పందెం లెవెల్ పెరిగిపోతోందనుకుంటాకదా?"

పావుగంటలో ఆట అయిపోయింది.

జయంత్‌కి జరగబోయేది ఊహించుకోలేక చెమటలు పట్టాయి. వత్తుకున్నాడు.

లేచి నించుంది. మెల్లిగా స్కర్ట్ పైకెత్తి లోపలికి చేతులు పోనిచ్చింది. జయంత్‌కి టెంపరేచర్ పెరిగిపోతోంది. ఆమె స్కర్ట్ లోపల వేసుకునే పరికిణీ తీసి బల్ల పక్కన కింద పడేసింది.


"ఒక్క తప్పు చేసాను. ఇంక తరువాత ఆటలో నో ఛాన్స్" అంది.

"నిజమే. అందుకని కరెక్ట్ పద్ధతి ఏంటంటే మీకు గెలవడానికి ఇంకో ఛాన్స్ ఇవ్వడమే" మెల్లగా నవ్వి "ఈసారి మీరు నాలుగువేలు గెలవవచ్చు" అన్నాడు.

"నేను వెళ్లాలండీ ఇంటికి లేటవుతుందికదా?" అంటూనే ఆట మొదలుపెట్టింది.

''ఆగండి'' అంటూ ఆపాడు జయంత్. ''నేను డబ్బు రెట్టింపు చేస్తున్నా మీరు మాత్రం ఒక్కటే ... మీరు కూడా రెండూ''

ఒకసారి పైకి చూసింది తలెత్తి. జయంత్ సూటిగా ఆమె కళ్లల్లోకి చూసి మళ్లీ దింపుకున్నాడు. ఆట కానిచ్చింది. నిజంగానే ఆట బాగా సాగింది ఈసారి. జయంత్ ఆల్మోస్ట్ ఓడిపోయాడు. అరగంట తరువాత గెలిచాడు.




కుడి కాలు నేలకేసి కొట్టింది కోపంగా. జయంత్ కంగారుగా చూస్తున్నాడు. కొంచెంసేపు బోర్డువేపు చూసి లేచింది. రెండు చేతులు స్కర్ట్‌లో టక్ చేసివున్న టీ షర్టుని బయటకి తీసాయి. మెల్లగా పైకి లేపాయి. జయంత్‌కి తెల్లటి సన్నటి ఆమె నడుం కనిపించింది. బొడ్డు. ఇంకా పైకి. పింక్ కలర్ బ్రా. ఆమె అంతవరకూ ఈజీగా తీస్తున్నది. కొంచెం గుంజుకోవడం ప్రారంభించింది. జయంత్ ఆమె బ్రానీ, దానిలోపల ఆస్తినీ చూస్తున్నాడేతప్ప ఇంకేదీ కనబడలేదు. ఇంకా పెనుగులాట. పైకి చూసాడు.

ఆమె జుట్టూ, టీషర్టు రెండూ ముడివేసుకుని కొట్టుకుంటున్నాయి. నీల మొహం కనబడట్లేదు. పూర్తిగా టీ షర్టులో ఇరుక్కుపోయింది. రెండు చేతులూ పైకెత్తి వున్నాయి. టీ షర్టు లోపల.

జయంత్ కదలకుండా నోరెళ్లబెట్టి చూస్తున్నాడు. అతని గుండె కూడా కొట్టుకోవడం మానేసి నీల శరీరంలో వున్న తన అందమైన ఫ్రెండ్‌ని అదే గుండెని జయంత్ చొక్కా చీల్చుకుని మరీ చూస్తోంది. జయంత్ మాత్రం చుట్టూ ఉన్న అందమైన ప్రదేశాల్లో ఆనంద విహారం చేస్తూ ఏవేవో కలలు కంటున్నాడు.

నీల హృదయం తను మొదట టీషర్ట్‌లో చూసినప్పుడు తన వర్ణన గుర్తొచ్చింది. ''వెన్నెలలాటి చిక్కని తెల్లటి హృదయాలు అదే హృదయం'' ఇంకో రెండు మూడు మాటలు కలపాలనుకున్నాడు. ''పాలవంటి నిండైన'' కలుపుకున్నాడు. నిజంగా ఆమె హృదయాలు జైలులో చోటు చాలక తప్పించుకోవాలని చూస్తున్నాయి. ''నిండిపోయిన అదే నిండైన హృదయం''. తనకి తెలీకుండా బయటకి అనేసాడు కూడా.

టీషర్టు గొడవలో వున్న నీల ''ఏంటీ?'' అని అరిచింది. అతను మాటాడలేదు. వినపట్లేదు కాబట్టి. నీల ఇంకా అరుస్తోంది.

ఒకేచోట చూస్తున్న కళ్లకి సడెన్‌గా ఫోకస్ పోయింది. ఏంటో అనుకుని అదిరిపోయాడు. చూపు అడ్జస్ట్ కాలేదు. తేరుకుని చూస్తే నీల శరీరం తనకి అరడుగు దూరంలోనే ఆగి వుంది. మైకంలో వుండి నీల దగ్గరకు రావడం చూడలేదు.

నీల ఇందాక వున్నట్టే తలా చేతులూ బట్టల్లో ఇరుక్కుని ఏమీ చేయలేని పరిస్థితిలో జయంత్ ముందుకొచ్చి ఆగింది.

గట్టిగా అరిచింది.

''అవస్థ పడుతున్నా కనిపించట్లేదా. కాస్త సాయం చెయ్యొచ్చుగా. పందెం గెలిస్తే చాలదండీ'' అని ఆగిపోయింది.

జయంత్ లేచి నించుని ఆమె హృదయాన్ని ఇంకో కోణం నుంచి చూసాడు. కొంచెం పొడుగు ఎక్కువ జయంత్. అందుకని హృదయాల మధ్య బంగారంలాంటి... అదే బంగారం గొలుసే-చివరిదాకా కనిపించింది డాలర్‌తోసహా.

శ్రీనాధుడు విజృంభించాడు ''మీటిన పసులు నీ మెరుగు పాలిండ్లకు సౌభాగ్యమస్తు'' ఓ అందాన్ని వర్ణించాడు. నీలకి కరెక్ట్‌గా సరిపోతుంది ఆ వర్ణన. అంత అద్భుతంగా వుంది తను చూస్తున్న సీనరీ!

ఆవేశంలో వున్న నీల గట్టిగా ఊపిరి పీల్చి వదలడం, దానివల్ల కదలికలు నీల తనకి బాగా దగ్గరగా నుంచుని వుండడంవల్ల 70 ఎంఎం స్క్రీన్ వున్న థియేటర్‌లో మొదటి వరుసలో కూచుని సినిమా చూస్తున్న అనుభూతి జయంత్‌కి. ఆమె ఊపిరి పీల్చి వదులుతుంటే జయంత్ తల పైకీ కిందకీ కదిల్చి మరీ ఎంజాయ్ చేస్తున్నాడు. తనని వెక్కిరిస్తున్నట్టు, కవ్విస్తున్నట్టు, వెర్రిగా పరుగెడుతున్నాయి ఆలోచనలు.

''ఓయ్'' అని గట్టిగా కేక. నీల. ''తీస్తావా తియ్యవా?''

''రా'' ''వా'' అయింది. ఎంజాయ్ చేసాడు. నవ్వుకుంటూ ''వస్తున్నా వస్తున్నా'' అని వీలైనంత స్లోగా గడుస్తున్న ప్రతి క్షణం రుచి చూస్తూ, కనిపిస్తున్న ప్రతి అంగుళం జుర్రుకుంటూ టీషర్టు నించి ఆమె తలా చేతులు విడుదల చేసాడు. తల ఫ్రీ అయ్యాక ఆమె మొహం ఎర్రగా కందిపోయి వుంది. జుట్టు అంతా రేగిపోయి చిందరవందరగా మొహంమీద పడి వుంది. టీషర్టు విసిరి కొట్టింది నేలమీద. జయంత్ కంగారుగా చూసాడు. నీల కోపంగా చూస్తూనే వుంది. కూచుంది.

ఆట మొదలెట్టింది. నిముషం దాటినా అతను ఆడట్లేదు. ''ఆడండీ'' అంది కొంచెం విసురుగానే ''టైమవుతోంది''

జయంత్ గుండె మళ్లీ లయ తప్పింది. ఏదో చెప్పాలని-

''అంటే ఇందాక ఆటలో మీరు అదే నేను గెలిచాను. అంటే ఆట ముందర మనం అంటే మనం ఒక పందెం వేసుకున్నాం. అంటే...''

''టీ షర్టు తీశానుగా'' అంది అర్థంకాక.

మళ్లీ సణిగాడు-''అంటే నేను అన్నాను కదండీ. అంటే నేను డబ్బు రెట్టింపు చేస్తున్నా మీరుమాత్రం ...ఒక్కటే''

మాట ఫినిష్ కాకముందే లేచి నుంచుని స్కర్ట్ విప్పేసింది. కిందపడేసి కూచుంది. బ్రాతో మాచ్ అయ్యే పింక్ పాంటీస్. పైనా కిందా కూడా సరిగ్గా కనబడే పొసిషన్‌లో కూచున్నాడు. ఆడాడు. సడెన్‌గా తలెత్తి ''అన్నట్టు పందెం ఈ ఆటకి?'' అన్నాడు. ఆమెని మాట్లాడనివ్వకుండా ''నేను రెట్టింపు చేస్తా. కానీ మీ రెండు అదే వున్న రెండూ-ఆ రెండూ తీసెయ్యాలి'' అన్నాడు తలతోనే చూపిస్తూ.

నవ్వేసింది ''నో ఛాన్స్. నేను ఓడిపోతే- అమ్మో -కదా?''

''ఖచ్చితంగా ఆఖరి ఆట. ఒకే పందెం. ఇరవైవేలు. మీ రెండూ'' అన్నాడు. ఆగాడు ఏమంటుందోనని. టెంప్ట్ అవుతుందో లేదో.

''ఈసారి మీరు గెలవడానికి మంచి ఛాన్స్ వుందికదా? మీరు మూడుసార్లు ఆల్మోస్ట్ గెలిచారు కదా?''

ఆలోచించింది ''కదా. ఓకే''


నీల ఈ ఆట వోడిపోతే తరువాత ఏం జరుగుతుందో దాని గురించి ఇద్దరూ మాటాడలేదు.

నీల రెండో ఎత్తు వేసింది. జయంత్‌కి తను సరిగ్గా ఏ ఎత్తు వెయ్యాలో అర్థమయింది. ఆడాడు. ఆ ఎత్తులవల్ల ఆట ఈసారి 7 నిముషాల్లో అయిపోయింది.

జయంత్ తన జన్మలో తను ఇన్నేళ్లు చెస్ ఆడడంలో ఎప్పుడు ఏడు నిముషాల ఆట ఆడలేదు. అంత ఘోరంగా ఎవరితోనూ ఓడిపోలేదు.

నీల గెలవడం తెరిచిన నోరు ముయ్యకుండా జయంత్ చూడడం ఫర్ ఏ ఛేంజ్. ఆమె హృదయాన్ని కాదు చూసింది అసలు నీల ఇంకా బ్రా పాంటీస్‌లోనే వుందన్న సంగతి కూడా మరచిపోయి షాక్‌తో చూస్తున్నాడు. ఆటలో నీల ఎత్తులు ఇంతకుముందు తను ఎప్పుడూ కనీ వినీ ఎరగనివి. పుస్తకాల్లో కూడా చదవనివి ''ఫెంటాస్టిక్'' అన్నాడు.

నవ్వుతూ ''మీరే అన్నారుగా. ఈసారి నేను గెలిచే ఛాన్స్ ఉందని'' అంది.




నీలకి తను ఇంకా బ్రా పాంటీస్‌లోనే వుందని తెలిసి కూడా ఆట తను గెలిచాక కూడా అర్జెంట్‌గా బట్టలు వేసుకోవాలన్న ఆరాటంలేదు. ఎందుకంటే ఇప్పుడు తను నగ్నంగా వున్నా జయంత్ పట్టించుకోడని తెలుసు. అంత షాక్‌లో వున్నాడు.

జయంత్‌కి నమ్మకం కలగలేదు ఇంకా. బోర్డు వైపు చూసాడు. తల పైకెత్తేసరికి నీల స్కర్ట్ టీ షర్టు వేసేసుకుంది.

లోపలి లంగా హాండ్ బాగ్‌లో కుక్కింది. టీ షర్టు స్కర్ట్‌లోకి టక్ చేసింది. చెప్పులేసుకుంది.

తల అడ్డంగా ఊపుతూ జయంత్ లోపలికెళ్ళి డబ్బు తెచ్చాడు. తన శృంగార కలలన్నీ ''ఎగిసిపడే పైకి అపుడె ధామ్మని పేలి ఒరిగె''

నీల అతని చేతిలో డబ్బు తీసుకుని చెయ్యి జాపింది. మైకంలో వున్నట్లు అందించాడు. ''థాంక్స్'' అంది. ''మళ్లీ ఇంకోసారి ఆడదాం ఎప్పుడైనా''

జయంత్ ఏం అనలేదు. నీల సడెన్‌గా వంగి బోర్డుమీద పావులన్నీ తను మొదట చూసినట్టే అంటే జయంత్ అతని ఫ్రెండ్‌తో ఆడిన సగం ఆటలో వున్నట్టు గబగబా సర్దేసింది. దిమ్మ తిరిగిపోయింది బోర్డు చూసి.

నీల ముందుకు వచ్చి అతని బుగ్గ మీద ఓ ముద్దిచ్చి గబగబా వెళ్లిపోయింది. మెల్లగా నీల వెళ్లినవైపు చూసాడు. హాల్ తలుపు మూసుకుంది.

సడెన్‌గా ''నీలా ఆగు ఎలా వెళ్తావు? ఆగు'' అని పరుగెత్తాడు. తలుపుతీసి చూస్తే పోర్టికోలో తన కారు పక్కన ఒక పెద్ద షిప్‌లాంటి ఎర్రటి మెర్సిడీస్ బెంజ్ కారు. తలుపు తెరిచి పట్టుకుని యూనిఫార్మ్‌లో వున్న డ్రైవర్. కారు ముందు ఓ మారుతీ జిప్సీ. ఇద్దరు సెక్యూరిటీ వాళ్లు తుపాకులతో. వెనక కూడా అంతే.

నీల ఎక్కింది. డోరు మూసి డ్రైవర్ ముందుకెళ్లాడు. నీల అద్దం దించి జయంత్‌వైపు చూసి మళ్లీ ఓ ముద్దు విసిరింది. కారు వెళ్లిపోయింది. ★



SARJAN